# Press Clippings appeared on 02.05.2017

# Namasthey Telangana

## ఈవీఎంలపై త్వరలో ఈసీ అఖిలపక్షం



**న్యూఢిల్లీ, నమస్తే తెలంగాణ:** ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్లు (ఈవీఎం) ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీల్లేకుండా పటిష్ఠంగానే ఉన్నాయని చెప్పేందుకు ఎన్నికల కమిషన్ త్వరలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్నది. ఎన్నికల ప్రక్రియలో మరింత పారదర్శకత, ప్రజల విశ్వాసాన్ని పెంచడం కోసం రాబోయే ఎన్నికలన్నింటిలో 'వోటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రెయిల్ (వీవీ ప్యాట్)'ను ఉపయోగించాలనుకుంటున్నది. రెండు ప్రభుత్వ రంగ సంస్థలైన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐఎల్) నుంచి 15 లక్షల వీవీప్యాట్లను కొనుగోలు చేస్తున్నట్లు ఎన్నికల ప్రధాన కమిషనర్ నజీం జైదీ శనివారం చండీగఢ్‌లో మీడియాతో చెప్పారు. ఇవి వచ్చే ఏడాది సెప్టెంబర్‌కల్లా సిద్ధమవుతాయని భావిస్తున్నట్లు తెలిపారు.

**ఈవీఎంల ట్యాంపరింగ్ సాధ్యమే: అఖిలేశ్**

**లక్నో:** రిమోట్ కంట్రోల్డ్ ఎలక్ట్రానిక్ చిప్ సాయంతో పెట్రోల్ బంకుల్లో గోల్‌మాల్ చేస్తున్న మాదిరిగానే ఈవీఎంల ట్యాంపరింగ్ కూడా జరిగే అవకాశం ఉందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని ఏడు పెట్రోల్ పంపులపై యూపీ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నిర్వహించిన దాడుల్లో ఎలక్ట్రానిక్ చిప్ సాయంతో పెట్రోల్ తస్కరిస్తున్న సంగతి బయట పడింది. ఈ నేపథ్యంలో అఖిలేశ్ పై విధంగా అన్నారు.